# 306.

"ఎడతెగక ప్రార్ధన చేయుడి" 1థెస్స 5:16

1. ఓ ప్రార్ధనా సు ప్రార్ధనా - నీ ప్రాభవంబున్ మరతునా?
నా ప్రభువున్ ముఖాముఖిన్ - నే బ్రణుతింతు నీ ప్రభన్
నా ప్రాణమా సు ప్రార్ధనా - నీ ప్రేరణంబుచే గదా
నీ ప్రేమధార గ్రోలుదు - నో ప్రార్ధనా సు ప్రార్ధనా - నీ

2. పిశాచి నన్ను యుక్తితో - వశంబుచేయ జూచుచో
నీ శాంతమైన దీప్తియే - నా శంకలెల్ల మానుపున్
నీ శక్తి నేను మరతునా - నా శైలమైన ప్రార్ధనా
నా శోక మెల్లదీర్చెడు - విశేషమైన ప్రార్ధనా - నా శోక

3. నీ దివ్యమైన రెక్కలే - నా దుఃఖభారమెల్లను
నా దేవుడేసు చెంతకు - మోదంబు గొంచుబోవును
సదాశుభంబులొందను - విధంబు జూపనీవెగా
నాధైర్యమిచ్చు ప్రార్ధనా - సుధాసుధార ప్రార్ధనా - నా ధైర్య

4. అరణ్యమైన భూమిలో - నా రమ్యమౌ పిస్గానగం
బురంగుగాను నెక్కి నా - చిర గృహంబు జూతును
శరీరమున్ విదల్చి నే - బరంబు బోవు వేళలో
కరంబు నిన్ను మెచ్చెదన్ - బరే శ ధ్యాన ప్రార్ధనా - కరంబు